

చెదిరిన రంగుల కళ

- కంప్యూటర్, టెక్నాలజీ రాకతోనే దెబ్బ
- జీవనోపాధి కోల్పోతున్న ఆర్టిస్టులు
- కుటుంబ పోషణకు ప్రత్యామ్నాయం వైపు

Sunday Special

కుంచె చేతబట్టి రంగు రంగుల బొమ్మలు, బోర్డులు, కాన్వాసులు వేసే ఆర్టిస్టుల జీవనం దుర్భరంగా మారింది. డిజిటల్ టెక్నాలజీ రాకతో ప్రజలు హ్యాండ్ ఆర్ట్స్ కన్నా సాంకేతిక టెక్నాలజీతో బొమ్మలు, బోర్డులకే మొగ్గు చూపుతున్నారు. దీంతో దశాబ్దాలపాటు కళను నమ్ముకున్న ఆర్టిస్టులకు ఉపాధి కరువై కుటుంబ పోషణ భారంగా మారింది. - పరిగి, మే 31(ఆంధ్రజ్యోతి)

అక్షరాలను అందంగా మలచి ఆకట్టుకునే పెయింట్లు, బొమ్మలు, బోర్డులుగా తీర్చిదిద్దే ఆర్టిస్టుల జీవితాలు ఈ డిజిటల్ యుగంలో దర్భరంగా మారాయి. ఆదరణ లేక వారు కొట్టుమిట్టాడుతున్నారు. ఆర్టిస్టులు నేర్చుకున్న కళకు ఆదరణ తగ్గి వారి జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. ఐదారేళ్ల క్రితం వరకు సైన్ బోర్డులు, బ్యానర్లు కన్పించేవి. సైన్ బోర్డు ఆర్టిస్టులే కాదు.. రంగుల్ని, అక్షరాలను నమ్ముకున్న

మిగతా 7వ పేజీలో...

వ్యవసాయం చేసుకుంటున్న



మాది పరిగి పట్టణ పరిధి ఎర్రగడ్డపల్లి. ఆర్టిస్ట్‌గా 18ఏళ్లు పని చేశా. పరిగి, హైదరాబాద్‌లలో సినిమా రంగంలోనూ ఆర్టిస్ట్‌గా పని చేశాను. అప్పట్లో నెలకు రూ.50వేల నుంచి 70వేల వరకు సంపాదించేవాణ్ని. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీ రాకతో ఉపాధి కరువైంది. దీంతో నాకున్న రెండెకరాల్లో పంటలు పండించుకుంటున్నా. ఎవరైనా ఆర్డరిస్తే వెళ్తా. అది కూడా నెలలో ఒకటి అరా వస్తాయి.

– షర్ఫొద్దీన్, ఆర్టిస్ట్, పరిగి

నయనానందం.. వేంకటేశ్వరుడి పరిణయం





కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితుడు వేంకటేష్‌మూర్తి, హాజరైన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

షాద్‌నగర్ అర్బన్, మే 31 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్‌కు ముఖద్వారంగా వెలిసిన లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో బెంగుళూర్‌కు చెందిన వేద పండితుడు వెంకటేష్‌మూర్తి బృందం శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెలవారుజాము వరకు కనుల పండువగా కల్యాణ తంతును జరిపించారు. షాద్‌నగర్‌కు చెందిన ఓ భక్తుడి ఆర్థిక సహాయంతో బెంగుళూరు నుంచే వెంకటేశ్వరుడు, అన్నమాచార్యులు, విజయదాసుల భారీ విగ్రహాలను, శ్రీదేవి, భూదేవి, స్వామివారి ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చారు. భారీ సెట్టింగ్‌లు ఏర్పాటు చేసి పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండపంలో వేంకటేశ్వరుడి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వేదికపై కల్యాణాన్ని నిర్వహించారు.

నా జీవితం.. స్వామి సేవకే అంకితం : మాజీ ఎమ్మెల్యే బక్కని

రాజకీయాల్లోకి రాకముందు నుంచి సమాజ సేవలో ఉన్న తాను తన జీవితాన్ని వేంకటేశ్వరుడి సేవకే అంకితమని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు స్పష్టం చేశారు. భక్తుల సహకారంతో శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని పునరుద్ధరించి పూర్వవైభవానికి తీసుకురాగలిగామన్నారు. సంపాదనలో కొంత భాగాన్ని సమాజం కోసం, ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం ఖర్చుచేయాలన్నారు. కుల మతాలకు, పార్టీలకతీతంగా ఆలయ అభివృద్ధి, దైవ కార్యక్రమాలకు సహకరిసున్న వారందరికీ కృతజ్ఞతలని తెలిపారు.

గున్‌గల్‌లో ప్రియాంకా వర్గిస్

ప్లాంటేషన్‌ను పరిశీలించిన సీసీఎఫ్



ఫారెస్టులో ప్రియాంకావర్గిస్, డీఎఫ్‌వో సుధాకర్‌రెడ్డి


ఇబ్రహీంపట్నం, మే 31 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రధాన రహదారి పక్కన రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధి గున్‌గల్ అటవీ ప్రాంతంతో వంద హెక్టార్లలో సెమీ మెకానికల్ మెథడ్ (ఎస్ఎంఎం)తో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌ను అటవీశాఖ ముఖ్య సంరక్షణాధికారి (సీసీఎఫ్) ప్రియాంక వర్గీస్ శనివారం పరిశీలించారు. గతేడాది గున్‌గల్ అటవీ ప్రాంతంతో 50 హెక్టార్ల చొప్పున వేర్వేరుగా రెండు చోట్ల ప్లాంటేషన్ చేశారు. మొక్కల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలపై ఆమెఆరా తీశారు. అంతేగాక వర్షం నీటి న్విలకోసం ఉపాధి హామీ పథకం కింద ఫారెస్టులో చేపట్టిన పనులను కూడా పరిశీలించారు. అలాగే మంచాల మండలం పరిధి ఆగాపల్లి నర్సరీలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2.26 లక్షల మొక్కల నర్సరీని, ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్వహిస్తున్న రెండు లక్షల మొక్కల నర్సరీని పరిశీలించారు. అటవీశాఖ నర్సరీలో పెరుగుతున్న మొక్కలను ఫారెస్టు కంచెల్లోనే నాటనున్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో పెంచుతున్న మొక్కలను మున్ముందు మనమహోత్సవం కార్యక్రమం కింద నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి డి.సుధాకర్‌రెడ్డి, ఎఫ్‌డీవో ఎం.వేణుమాధవరావు, రేంజ్ అధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి, సెక్షన్ అధికారి నర్సింహులు ఉన్నారు.

ఇళ్లెట్టా కట్టేది?

ప్రతీ ఒక్కరికి సొంతిల్లు కట్టుకోవాలని కోరిక ఉంటుంది. ఇప్పుడు ఆ ఆలోచన చేయాలంటేనే మధ్యతరగతి కుటుంబాలకు దడ పుడుతోంది. నిర్మాణ సామగ్రి ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. నాలుగేళ్ల నుంచి ధరలు దాదాపు రెట్టింపయ్యాయి. సిమెంట్, స్టీలు ధరలు మండిపోతున్నాయి. ఇటుక, ఇసుక, గ్రానైట్ ముట్టుకుంటే భగ్గుమంటున్నాయి. ఈ రేట్లను చూసి ఇల్లు వద్దు ఏమీ వద్దని మిన్నకుంటున్నారు. కొందరు నిర్మాణంలో ఉన్న ఇంటిని ఎలా పూర్తి చేయాలో అని తలలు పట్టుకుంటున్నారు.



నజ్దీక్‌సింగారంలో నిర్మాణంలో ఉన్న ఇల్లు



గృహ నిర్మాణం.. పెనుభారం

- పెరిగిన ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు
- చుక్కలనంటిన స్టీలు, సిమెంట్ రేటు
- ఆకాశాన్నంటిన ఇసుక, ఇటుక
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై తీవ్ర ప్రభావం
- కలగానే సామన్యుడి సొంతింటి కల



యాచారం, మే31 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో పేదలు ఇల్లు కట్టుకోవడం గగనమై పోయింది. ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు ఆకాశాన్నంటాయి. ఇటుక, ఇసుక, సిమెంట్, ఐరన్ విపరీతంగా పెరిగిపోయాయి. అంతేకాకుండా మేస్త్రీల, కూలీల చార్జీలు డబుల్ అయ్యాయి. దీంతో సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటేనే బెంబేలెత్తుతున్నాడు. ఈ రోజుల్లో డబుల్ బెడ్ రూం కట్టుకోవాలంటే కనీసం రూ.30లక్షల ఖర్చు చేయాల్సిందే. అద్దెలు కట్టలేక ఇంటి నిర్మాణం మొదలుపెడితే తడిసి మోపెడవుతోంది. కొందరు ఇళ్ల నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చలేక అవస్థలు

మిగతా 8వ పేజీలో...

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఇర్విన్ గ్రామ రైతులు



మా గ్రామంలో రిజర్వాయర్ వద్దు

కలెక్టరేట్ ఎదుట ఇర్విన్ రైతులు ధర్నా

రంగారెడ్డి అర్బన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : మాడ్గుల మండలం ఇర్విన్‌లో నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడారు. 2016లో గత ప్రభుత్వ హయాంలో ఇర్విన్ గ్రామంలోని రైతుల అభిప్రాయాలకు వ్యతిరేకంగా 0.5 టీఎంసీ రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రకటన విడుదల చేసిందని తెలిపారు. ఆ సమయంలో మా భూములు రిజిస్ట్రేషన్ విలువ రూ.80 వేలు ఉండగా ప్రస్తుతం రూ. 2.65 లక్షలు ఉందని తెలిపారు. కాలువను తీసుకెళ్తే ఎలాంటి అభ్యంతరం లేదని, ఒక వేళ కచ్చితంగా రిజర్వాయర్‌ను నిర్మిస్తే భూ బాధితులకు మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ట్రిబుల్‌ఆర్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న రైతులకు ఏ విధమైన పరిహారం అందిస్తున్నారో అలాగే ఇవ్వాలని కోరారు. ధర్నాలో అనిత, లక్ష్మమ్మ, కె.యాదమ్మ, కె. సంతోష, ఎం. యాదమ్మ, అలివేలు, పి. యాదయ్య, పద్మ, రత్నయ్య, ఆర్. నర్సమ్మ, వెంకటయ్య, సైదమ్మ, మల్లయ్య, ఆర్ సాలయ్య, మల్లేష్, అంజయ్య, క్రిష్ణయ్య, ఆర్ రమేష్, మల్లయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పిల్ల కాకుల్లారా.. నా ముందే కుప్పి గంతులా..?



వానరం : హో.. ఈ చెరువు వద్ద ఎంత ప్రశాంతంగా ఉందో..



కాకులు : ఏయ్.. ఇది మా ప్లేస్... ఇక్కడెందుకు కూర్చున్నావ్.. ఇక్కడి నుంచి వెళ్లిపో



వానరం : దీనమ్మ.. వీటితో నాకెందుకు గోల.. పక్కనెళ్లి కూర్చుందాం..



కాకులు : పక్కనే కాదు.. ఈ ప్రాంతంలోనే నువ్వు కనిపించొద్దు.. ఇదంత మాదే..



వానరం : పోనీలే అని ఊరుకుంటే... నన్నే గెలుకుతారా.. రండే.. మీ అంతే చూస్తా..

మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిరాల పెద్దచెరువు వద్ద ఓ వానరం అక్కడి ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఓ గ్రిల్‌పై కూర్చొని ఉంది. కొన్ని కాకులు వచ్చి దానితో వైరం పెట్టుకున్నాయి. కాకులు చికాకు పెట్టడంతో ఇక లాభం లేదనుకొని కోతి ఎదురుదాడికి దిగింది. నా ముందే కోతి చేష్టలు చేస్తారా.. అని ఫైర్ అయ్యింది. కాకులను వానరం తరిమే దృశ్యాలు 'ఆంధ్రజ్యోతి' క్లిక్‌మనిపించింది.

- ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, రంగారెడ్డి జిల్లా

మావోలతో శాంతి చర్చలు జరపాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు



మాట్లాడుతున్న హేమంతరావు

చేవెళ్ల, మే 31 (ఆంధ్రజ్యోతి) : మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ఆరు రోజులుగా చేవెళ్లలో నిర్వహిస్తున్న జన సేవాదళ్ శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులు, మైనారిటీలపై దాడులు అధికమయ్యాయన్నారు.. అలాగే పేదరికం, నిరుద్యోగం పెరిగిందన్నారు. ధరలు ఆకాశాన్నంటి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే భారత్‌లో మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రెట్టింపయ్యాయన్నారు. జనసేవాదళ్ కార్యకర్తలు సీపీఐకి అండగా ఉంటారన్నారు. పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఎం.ప్రభులింగం, కె.రామస్వామి, రామకృష్ణ, ఆర్.యాదగిరి, పంజాల రమేశ్, అనిల్‌కుమార్, మురళి, మోహన్, కర్ణ కుమార్, సత్యానారాయణచారి, సత్తిరెడ్డి, సుధీర్, శ్రీనివాస్, జంగయ్య, గిరి పాల్గొన్నారు.



విదేశీ మోజులో పడొద్దు

మన సంస్కృతి గురించి చిన్నారులకు తెలియజేయాలి

ప్రజ్ఞావేదిక్ తరగతులను ప్రారంభించిన చినజీయర్ స్వామి

8

శంకర్‌పల్లిలో ఉమ్మడి ఏపీ మాజీ సీఎం

ల్యాండ్ రిజిస్ట్రేషన్‌కు వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి

శంకర్‌పల్లి, మే 31(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి భూమి రిజిస్ట్రేషన్ కోసం శనివారం శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. మండల పరిధిలోని జన్వాడలో గల సర్వే నెంబర్ 724లో 1.20ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వచ్చినట్లు శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయ అధికారులు తెలిపారు. సుమారుగా ఆయన అరగంట పాటు ఉన్న ఆయన రిజిస్ట్రేషన్ ప్రకియ ముగిసిన వెంటనే నగరానికి వెళ్లారు. ఆయనతో ఫొటోలు దిగేందుకు పలువురు ఆసక్తి కనబరిచారు.



తహసీల్దార్ కార్యాలయం నుంచి బయటకు వస్తున్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి



మొదళ్లగూడలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పారదర్శకంగా కాంగ్రెస్ ప్రజాపాలన

నందిగామ, మే 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పారదర్శకంగా ప్రజాపాలన కొనసాగుతుందని, అర్హులందరికీ సొంతింటి కల నెరవేరుస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం నందిగామ మండలం మోత్కుళ్లగూడ, ఈదులపల్లి, శ్రీనివాసులగూడ, మజీద్‌మామిడిపల్లి, మంచన్‌పహాడ్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసి లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. మొదటివిడతలో నందిగామ మండలానికి 402ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నిర్వాకంతో అదుపు తప్పిన ఆర్థిక వ్యవస్థను సీఎం రేవంత్‌రెడ్డి చక్కదిద్దుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్ట్ వద్ద తట్టెడు మట్టికూడా వేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో జంగ నర్సింలు, శివశంకర్‌గౌడ్, దేపల్లి కుమార్‌గౌడ్, నవీన్‌గౌడ్, సతీష్ ముదిరాజ్, చీకుర్తి దర్శన్, పసుల బుచ్చయ్య, కావలి క్రిష్ణ, శేఖర్‌రెడ్డి, జంగయ్య, రాజలింగం, గోపాల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, పనారి స్వామి, వేణు, మధుగౌడ్, బిక్షపతి, రాజు, మల్లేష్ అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి వేడుకలు

కడ్తాల్, మే 31(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కోర్నకొండ తండాలో శనివారం బొడ్రాయి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బొడ్రాయి వేడుకల నేపథ్యంలో తండాలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాలలో ఉన్న గిరిజనులు తండాకు తరలి వచ్చారు. బొడ్రాయి వద్ద తండా గిరిజనులు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు బోనం కుండలతో బొడ్రాయి వద్దకు వచ్చి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ యాదయ్య, నాయకులు వెంకటయ్య, లాయక్‌అలీ, జంగయ్య, రాజునాయక్, మహేశ్ యాదవ్, రాజు, శ్రీను, చందర్, దేవ్, గోపాల్, దేవేందర్, సంతోష్, దేవుజా, పాండురెడ్డి, శ్రీకాంత్, భాస్కర్, మహేందర్, పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకలకు విరాళం

కడ్తాల్ మండలం కోర్నకొండ తండాలో శనివారం బొడ్రాయి వేడుకలకు బీఆర్ఎస్ నాయకులు రూ.45వేలు విరాళాలు అందజేశారు. జర్పుల రాదాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ ఛైర్మన్, లంబాడహక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ రూ.25 వేలు, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్‌రూ.10వేలు, మైసిగండి మాజీ సర్పంచ్ తుల సీరామ్ నాయక్ రూ.5వేలు, మాజీ ఉపసర్పంచ్ పాండు రూ.5వేలు అందజేశారు.వేడుకలకు విరాళాలు అందజేసిన నాయకులకు నిర్వాహకులు సత్కరించారు.



యాచారం : పూజలు నిర్వహిస్తున్న పండితులు

ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

కందుకూరు: మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి



విగ్రహాలను శుద్ధి చేస్తున్న మహిళా భక్తులు

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఆలయాన్ని గ్రామానికి చెందిన కుర్ణమోని సుమలతా జయేందర్‌ముదిరాజ్ సహకారంతో నిర్మించారు. ఈనెల 30 నుంచి జూన్ ఒకటి వరకు



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న గిరిజనులు



బోనాలతో వెళుతున్న మహిళలు

వేద పండితులు రేవెళ్ల రాజుశర్మ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠతో పాటుసింహవాహనం, బలిపీఠం, ధ్వజస్తంభం, ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు కొనసాగనున్నాయి. శనివారం ఉదయం చండీహోమం, విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, బోనాల ఊరేగింపు ఉంటుందని ఆలయ నిర్మాణ దాత కుర్ణమోని సుమలతా జయేందర్ ముదిరాజ్ తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ గ్రీన్‌ఫార్మా పోలీస్ స్టేషన్ సీఐ లిక్కి కృష్ణంరాజు, పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు

వికారాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరికి ఉద్యోగ విరమణ తప్పదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరవణ అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో జీవరాజు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవాన్ని శనివారం పట్టణంలోని తేజ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ తరపున జీవరాజును ఘనంగా సన్మానించారు. పదేళ్లుగా జిల్లాలో సమర్థవంతమైన అధికారిగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డీఎంహెచ్‌వో తుకారం, నాంపల్లి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాయిబాబా, డాక్టర్ రవీంద్రనాయక్, డాక్టర్ రతన్‌లాల్, రిటైర్డ్ డీఎంహెచ్‌వో షిండే, డాక్టర్ పవిత్ర, డాక్టర్ బీబీ జానీ, డాక్టర్ నిరోషా, డాక్టర్ ప్రవీన్ కుమార్, టీజీవో ఉపాధ్యక్షుడు చంద్రప్రకాశ్ పాల్గొన్నారు.



జీవరాజును సన్మానిస్తున్న అధికారులు



టేకుల్‌కోడ్ శివారులో పొలంలో పత్తి విత్తనాలు విత్తుతున్న కూలీలు

అన్నదాతలు బిజీబిజీ

కొడంగల్ రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషంలో ఉన్నారు. మే చివరి వారంలోనే తొలకరి పలకరించడంతో రైతన్నల్లో ఆశలు చిగురించాయి. కొడంగల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు రెండు రోజులుగా పొలాల్లో అరకలు దున్ని విత్తనాలు వేసే పనుల్లో బిజీ అయ్యారు

ధాన్యం కొనాలని ఆందోళన



కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

బషీరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): వడ్లకొనుగోలు చేయడంలేదని మైల్వార్ కేంద్రంవద్ద రైతులు శనివారం ఆందోళనకు దిగారు. ధాన్యం తెచ్చి రోజులు గడుస్తున్నా తూకాలు వేయడంలేదని నిర్వాహకుడితో గొడవ పెట్టుకున్నారు. ఓ పక్క వర్షాలతో అవస్థలు పడుతున్నామని, నిత్యం ఎండబోసి కప్పి ఉంచడమే కానీ కొనుగోలు చేయడంలేదని రైతులు వాపోయారు. తూకాలు వేసి రైసుమిల్లుకు పంపిస్తే ధాన్యం బాగలేదని, లారీలను వెనక్కి పంపుతున్నారని రైతులు వాపోయారు. ఈ విషయమై స్థానిక నాయకులు కె.నరేందర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి ఫోన్‌లో వివరించగా..రైతులు ఆందోళన చెందొద్దని, అధికారులను పంపి కొనుగోలు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే కాశీంపూర్ కొనుగోలు కేంద్రంలో రైతులు నిర్వాహకులతో గొడవకు దిగారు. 800బస్తాల ధాన్యాన్ని మిల్లుకు పంపితే బస్తాకు 7కిలోల చొప్పున కట్ చేశారని రైతులకు చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రేషన్‌కార్డుదారులకు ఒకేసారి మూడునెలల బియ్యం పంపిణీ

● వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, మే31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఈసారి రాష్ట్రంలో అత్యధిక వర్షాలు కురియనున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డుదారులకు మూడు నెలలకు సంబంధించిన సన్నబియ్యం ఒకేసారి పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. జిల్లాలో 588 రేషన్ దుకాణాల ద్వారా 2,51,097 కార్డుదారులకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి ఒకేసారి 16,518 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు.ఈసారి జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించాలనే లక్ష్యం నిర్దేశించుకోగా, ఇప్పటి వరకు రైతుల నుంచి 67,250 మెట్రిక్ టన్నులు సేకరించామని, ఈధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.104 కోట్లు జమచేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ఇంకా 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని భావిస్తున్నామని, గత సీజన్‌తో పోలిస్తే ఇప్పటికే రెండింతల ధాన్యం జిల్లాలో కొనుగోలు చేశామని చెప్పారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం సేకరించేందుకు ఇప్పటి వరకు 24.70 లక్షల గోనె సంచులు సరఫరా చేశారన్నారు. ధాన్యం సేకరణ సజావుగా కొనసాగేలా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

తహసీల్దార్లకు పోస్టింగులు...

వికారాబాద్ జిల్లాలో పది మంది తహసీల్దార్లకు బదిలీలు, కొత్త పోస్టింగులు కేటాయిస్తూ కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో ఐదుగురు తహసీల్దార్లు గత ఎన్నికల సమయంలో ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లి ఇటీవల తిరిగి వచ్చిన వారున్నారు. జె.బుచ్చయ్యకు నవాబ్‌పేట తహసీల్దార్‌గా పోస్టింగ్ ఇవ్వగా, షాహెదాబేగంను బషీరాబాద్ తహసీల్దార్‌గా, వహీదా ఖాటూన్‌ను చౌడాపూర్, ఎస్.రవీందర్‌ను మోమిన్‌పేట్, ఎన్.వెంకటస్వామిని యాలాల్ తహసీల్దార్లుగా నియమించారు. ఇదిలాఉంటే, దోమ తహసీల్దార్ పురుషోత్తంను మర్పల్లికి బదిలీ చేయగా, మోమిన్‌పేట్ తహసీల్దార్ మనోహర్ చక్రవర్తిని కులకచర్ల, వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం డీఏవో గోవిందమ్మను దోమ తహసీల్దార్లుగా బదిలీ చేశారు. మర్పల్లి తహసీల్దార్ మునీరుద్దీన్‌ను కలెక్టరేట్ ఈ-సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేయగా, సెలవులో ఉన్న కులకచర్ల తహసీల్దార్ మురళీధర్‌ను తాండూరు సబ్ కలెక్టరేట్ డీఈవోగా నియమించారు.

సదస్సులకు సరిపడా సిబ్బందిని కేటాయించాలి

మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, 31(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డీఆర్వో హరిప్రియాతో కలిసి ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులు నిర్వహించే గ్రామాల్లో ముందు రోజు చాటింపు ద్వారా ప్రజలకు తెలపాలన్నారు. వారి అర్జీలతో పాటు సంబంధిత డాక్యుమెంటు కాపీలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కేటగిరీల వారీగా అంశాలను పరిశీలించి అర్జీలను వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. రెవెన్యూ సదస్సులకు సరిపోను సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, శ్యాంప్రకాష్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

● ఎమ్మెల్యే మల్లారెడ్డి



అన్నోజిగూడలోని శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పూజలు



స్వామివారిని దర్శించుకున్న వజ్రేష్ యాదవ్ తదితరులు

ఘట్‌కేసర్, మే 31 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని శ్రీకంఠ మహేశ్వర స్వామిని ప్రార్థించినట్లు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆయన శనివారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో జరిగిన శ్రీకంఠ మహేశ్వర స్వామి ఆలయ 3వ వార్షికోత్సవ పూజల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకుడు ఏర్పాటుచేసి రియల్ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి కంఠమహేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండల్‌రెడ్డి, శ్రీనివాస్, రెడ్డియా, బద్దం జగన్‌మోహన్‌రెడ్డి, సాయిరెడ్డి, శేఖర్, మహేష్, చిన్న నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చెదిరిన రంగుల కళ

● కంప్యూటర్, టెక్నాలజీ రాకతోనే దెబ్బ

● జీవనోపాధి కోల్పోతున్న ఆర్టిస్టులు

● కుటుంబ పోషణకు ప్రత్యామ్నాయం వైపు

(ఐదో పేజీ తరువాయి..)

కమర్షియల్ ఆర్టిస్టులు, ఫొటో స్టూడియో బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్టులు, అద్దాల పెయిటింగ్ కళాకారులు నేటి టెక్నాలజీ తాకిడికి తట్టుకోలేకపోతున్నారు. నేర్చుకున్న కళతో ఉపాధి దొరక్క వేదన పడుతున్నారు. చిత్రపటాలు, సైన్‌బోర్డులు, క్లాత్ బ్యానర్ల స్థానంలో ఫ్లెక్సీ ప్రింట్‌లు, డిజిటల్ బోర్డులొచ్చాయి. కళాకారుల కుంచెలు మూలనపడ్డాయి. సినిమా రిలీజ్ సమయాల్లో హీరోల కటౌట్ పెయింటింగ్స్ కనిపించేవి. ప్రస్తుతం వాటి స్థానంలో ఫ్లెక్సీలు వస్తున్నాయి. గోడలపై ప్రభుత్వ అడ్వర్టైజ్‌లు వేస్తున్నా వాటిని కాంట్రాక్టర్లే సొంతం చేసుకుంటున్నారు. ఏళ్లుగా కళను నమ్ముకున్న వారికి ఉపాధి కరువై జీవనం దినదిన గండంగా మారింది.



పెయింట్ వేస్తున్న షర్ఫొద్దీన్

ఓ ఆర్టిస్ట్ ప్రస్థానం

ఫూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల్‌కు చెందిన బ్రహ్మాంచారి 1987లో మూడో తరగతి చదువుతున్న నాటి నుంచే బొమ్మలు గీయడం ప్రారంభించాడు. ఆరో క్లాసు నుంచి చదువు, ఆర్టిస్టు జీవితాన్ని ప్రారంభించాడు. 35ఏళ్లుగా బొమ్మలు గీయడమే కాకుండా జనరల్ ఆర్టిస్ట్‌గానూ అనుభవం ఉన్నా నేటి పరిస్థితుల్లో జీవనానికి సరిపోను ఆదాయం రాక ఇబ్బంది పడుతున్నాడు. అప్పట్లో ఇతనే ఇద్దరికి ఉపాధి కల్పించాడు. డిజిటల్‌బ్యానర్ల రాకతో బతుకులు దుర్భరం అయ్యాయని వాపోయాడు. నెలకు 50వేల వరకు సంపాదించే వాడినని, ఇప్పుడు పనిదొరకడం లేదన్నాడు.

ఆర్టిస్టు పనులకు రేట్లు ఇలా

గ్రాఫ్స్, బోర్డులకు వేసే రంగుల ఖర్చు, వినియోగదారులిచ్చే రేటుకు గిట్టుబాటు కావడం లేదు. అదే కంప్యూటర్ ఫ్లెక్సీలు సగం రేట్లకే వస్తుండడంతో వినియోగదారులు ఆరిస్టుల వద్దకు రావడం లేదు. 8/12ఫీట్ల బొమ్మలు, ఇతర పెయింట్లకు ఎనామిల్ పెయింట్‌కు రూ.3వేలు, కాన్వాస్ పెయింట్ అయితే రూ.6వేల ఖర్చు అవుతుంది. 4/6ఫీట్ల బొమ్మలు, పెయింట్ బోర్డు తయారీకి పెయింట్‌తో వెయ్యి రూపాయల ఖర్చు, రెండు రోజుల సమయం పడుతుంది. కాన్వాస్ పెయింట్ అయితే రూ.3వేలు, నాలుగురోజుల సమయం పడుతుంది. 2/2ఫీట్ల ఎనామిల్ పెయింట్‌కు వెయ్యి, ఒకరోజు సమయం, కాన్వాస్ పెయింట్ అయితే రూ.2వేల ఖర్చు, ఒక రోజు సమయం పడుతుందని ఆర్టిస్టులు చెబుతున్నారు. కార్టూన్లు అయితే 12/6 ఇంచుల కార్టున్‌కు రూ.300, 6/6 ఇంచ్‌ల బొమ్మకు రూ.300 తీసుకుంటారు. బోర్డు పెయింట్లకయితే ప్రతీ స్క్వేర్ ఫీటుకు రూ.40 చొప్పున తీసుకుంటారు. ఉన్నత పాఠశాల బోర్డు, చిత్రాలు, క్లాస్ రూం పెయింట్లకు రూ.20వేలకుపైగా ఖర్చువుతుంది. వీటిలో మెమొరీ డ్రాయింగ్, స్టిల్ లైఫ్, నేచర్, లెటర్ రైటింగ్, ఫ్రీ అండ్ డ్రాయిగ్, జామెటికల్, మోడల్ డ్రాయింగ్, ప్యాట్రన్ డైజైన్‌లు ఉంటాయి. పాఠశాల పనులకు పది రోజుల సమయం పడుతుంది. రంగులకు పది వేల వరకు ఖర్చువుతుంది.

డిజిటల్ దెబ్బ..!

చేతి ఆర్టిస్టుల ధరలతో పోలిస్తే సగానికే డిజిటల్ బ్యానర్లు, బోర్డులు లభ్యం కావడంతో వ్యాపారస్తులు, ఇతర వినియోగదారులు డిజిటల్‌కు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఆర్టిస్టులు ఉపాధి కోల్పోతున్నారు. రెండున్నర మీటర్ల పొడవు క్లాత్ బ్యానర్ కావాలిస్తే ఆర్టిస్టుల వద్ద 400 ఖర్చువుతుంది. అదే డిజిటల్ బ్యానర్ అయితే రూ.200 అవుతుంది. డిజిటల్ రాకతో తమ కళకు గుర్తింపు లేక గిరాకీ బాగాపడిపోయిందని కళాకారులు వాపోతున్నారు.

కాంట్రాక్ట్ టీచర్‌గా పని చేస్తున్నా



ఆర్టిస్ట్ రంగంలో ఉపాధి దొరక్క కొన్ని రోజులు వ్యవసాయం చేశా. ఇప్పుడు సోమన్‌గుర్తి ఉన్నత పాఠశాలలో కాంట్రాక్ట్ డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్నా. జీతం కూడా సకాలంలో ఇవ్వడం లేదు. ఆర్టిస్టులను అడిగేవారు, పట్టించుకునేవారే లేరు. వందలాది మంది ఆర్టిస్టులు రోడ్డునపడుతున్నారు. ప్రభుత్వం మాకు ఉపాధి కల్పించాలి.

- బ్రాహ్మంచారి ఆర్టిస్ట్, పరిగి



నూతన కార్యవర్గంతో సైదులు

సమస్యల పరిష్కారానికి కృషి

● టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు

కడ్తాల్, మే 31(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు అన్నారు. శనివారం కడ్తాల మండలం మైసిగండి గ్రామంలో ఆమనగల్లు బ్లాక్ స్థాయి జర్నలిస్టుల నూతన కార్యవర్గాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నర్సింహ, అధ్యక్షుడిగా శంకర్, ప్రధాన కార్యదర్శిగా నరేశ్, ఉపాధ్యక్షులుగా శేఖర్, హఫీజ్, లక్ష్మణ్, కోశాధికారిగా యాదగిరి, సంయుక్త కార్యదర్శులుగా తిరుపతయ్య, తిరుపతయ్య గౌడ్, ప్రచార కార్యదర్శులుగా రవి, గణేశ్, సహాయ కార్యదర్శిగా శేఖర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీను, అజీమ్‌లను ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా ఆనంద్, జిల్లా కమిటీ సభ్యులుగా యూనుస్, చంద్రశేఖర్, వెంకటేశ్‌లను ప్రతిపాదిస్తున్నట్లు తీర్మానం చేశారు. జర్నలిస్టుల సమస్యలు హక్కులు, సంక్షేమం, కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు శంకర్, కార్యదర్శి నరేశ్‌లు పేర్కొన్నారు. నూతన కార్యవర్గాన్ని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యుడు దేవేందర్, జిల్లా నాయకులు సురేశ్, శ్రీనివాసాచారి, గణేశ్, చంద్రశేఖర్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు సముదాయంలో సౌకర్యాలు కల్పించాలి

షాద్‌నగర్ అర్బన్, మే 31(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ కోర్టు సముదాయానికి సౌకర్యాలను పెంచాలని బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు. కోర్టు ఆవరణలో బీటీ వేయాలని, భవనంపై రెండోఫ్లోర్ నిర్మించాలని కోరినట్లు తెలిపారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంతో కృతజ్ఞతలు తెలిపినట్లు వేణుగోపాల్‌రావు చెప్పారు. ఆయనతో బార్ అసోసియేషన్ నాయకులు గుండుబావి శ్రీనివాస్‌రెడ్డి, అంతారం నర్సింహులు, బొమ్మగళ్ళ రమేష్, పబ్బె శ్రీశైలం, రేవల్లి విజయ్‌కుమార్, పాత్లావత్ రూప్‌సింగ్‌లు ఉన్నారు.



ఎమ్మెల్యే శంకర్‌కు వినతిపత్రం ఇస్తున్న వేణుగోపాల్‌రావు

ధూమపానం ఆరోగ్యానికి హానికరం

● సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

వికారాబాద్, మే 31: పొగతాగడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని, ధూమపానం మానేస్తేనే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా న్యాయసంస్థ(డీఎల్ఎస్ఏ) సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని మెడికల్ కాలేజీ కన్‌స్ట్రక్షన్ సైట్‌లో శనివారం అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కల్పించారు. పట్టణంలోని అనంతగిరిపల్లి పీహెచ్‌సీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కార్మికులతో కలిసి పొగతాగడం మానేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరవణ, అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాశ్‌కుమార్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అడ్వకేట్లు వెంకటేశ్, రాములు, అడ్వకేట్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరు

మాజీ సర్పంచ్‌లకు ప్రశంసలు



ప్రశంసాపత్రాలు అందుకుంటున్న లక్ష్మీనర్సింహారెడ్డి, శంకర్

కడ్తాల్, మే 31(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం జన్‌మన్ యోజన) పథకం ద్వారా అందించిన సేవలకు కడ్తాల మండల పరిధి కడ్తాల, అన్మాస్‌పల్లి, ఎక్వాయిపల్లి గ్రామాల మాజీ సర్పంచ్‌లకు ప్రశంసలు లభించాయి. 2019-2024లో విద్యుత్, సురక్షిత తాగునీరు, విద్య, జీవనోపాధి పథకాలు ఆదివాసీలకు చేరువయ్యేలా కృషి చేసినందుకు కడ్తాల మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, అన్మాస్‌పల్లి మాజీ సర్పంచ్ శంకర్, ఎక్వాయిపల్లి మాజీ సర్పంచ్ నుగుణసాయిలుకు విద్యుత్ శాఖ రాజేంద్రనగర్ ఎస్ఈ శ్రీరాంమోహన్ కడ్తాల విద్యుత్‌సబ్‌స్టేషన్ వద్ద శనివారం ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజల సహకారంతోనే పథకాల లక్ష్యాలను పూర్తిచేసుకున్నట్లు లక్ష్మీనర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లను ఎస్ఈ శ్రీరాంమోహన్ అభినందించారు. కార్యక్రమంలో ఏడీఈలు బాలకృష్ణ, శంకర్, ఏఈ నరేందర్, నాయకులు రాంచంద్రయ్య, అశోక్,కృష్ణయ్య, యాదయ్యగౌడ్, శేఖర్ పాల్గొన్నారు.



మంచాల : అమ్మవార్ల పూజలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

ప్రతీ ఒక్కరు దైవభక్తి అలవర్చుకోవాలి

యాచారం, మే 31(ఆంధ్రజ్యోతి): సమాజంలో శాంతి నెలకొనాలంటే ప్రతీ ఒక్కరు దైవభక్తి అలవర్చుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం మంచాల మండల కేంద్రంలో గంగమ్మ, పెద్దమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ దైవభక్తితో పాటు ప్రతీ ఒక్కరు యోగా, ధ్యానం చేయడం అలవర్చుకోవాలన్నారు. సమాజంలో నేడు అశాంతి నెలకొనడానికి దైవచింతన లేకపోవడమే కారణమని అన్నారు. మండల ప్రగతి కోసం తన వంతు సహకారమందించనున్నట్లు వెల్లడించారు. అంతకుముందు నిర్వాహకులు ఎంపీని ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు జయమ్మ, నాయకులు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ'లకు కనీస వేతనం అందించాలి

సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్

కందుకూరు, మే 31(ఆంధ్రజ్యోతి): గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిన్నారుల ఆలనాపాలన చూస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. కందుకూరు సెక్టార్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లకు రూ.26వేల కనీస వేతనం అందించాలని, వారితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ వెట్టిచాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. 26 సంవత్సరాలుగా పాలకులు వారి సమస్యల పట్ల చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. జూన్ 9న దేశ వ్యాప్తంగా 39 జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌రాజ్

రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలి

● ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి

ఇబ్రహీంపట్నం, మే 31(ఆంధ్రజ్యోతి): జూన్ 3 నుంచి 23 వరకు గ్రామాలవారీగా జరుగనున్న రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో కె.అనంతరెడ్డి సూచించారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ హాల్‌లో డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సదస్సులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, వీలైనంతమేర చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేట్లు చూడాలని ఆదేశించారు. నూతన ఆర్వోఆర్, భూభారతి చట్టం వచ్చిన తర్వాత అనేక మార్పులు తీసుకువచ్చారని.. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి దగ్గరికే వెళ్లి సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాల వారీగా అన్ని రికార్డులను వెంట తీసుకెళ్లి సమస్య ఏదైనా కూలంకషంగా తహసీల్దార్ల పరిధిలో పరిష్కారమయ్యేవి అక్కడే పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసులను మినహాయించి, సమస్యలు పరిస్కారం వాటిపై దరఖాస్తులు తీసుకొని ఉన్నతాధికారులకు పంపాల్సి ఉంటుందన్నారు. రోజువారీగా వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించిన వివరాలను అదేరోజు సాయంత్రం పంపాలని సూచించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్, మాడ్గుల తహసీల్దార్లు సునీతారెడ్డి, ప్రసాద్‌రావు, అయ్యప్ప, సుదర్శన్‌రెడ్డి, జానకి, వినయ్‌సాగర్‌లు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో అనంతరెడ్డి తదితరులు



మాట్లాడుతున్న త్రిదండి చినజీయర్ స్వామి

విదేశీ మోజులో పడొద్దు

- పిల్లలకు భారతీయ సంస్కృతిని తెలియజేయాలి
- భగవద్గీత భారతీయ సంస్కృతికి కేంద్రబిందువు
- మోకిలలో ప్రజ్ఞావేదిక్ తరగతుల ప్రారంభంలో చినజీయర్ స్వామి

శంకర్‌పల్లి, మే 31(ఆంధ్రజ్యోతి): విదేశీ మోజులో పడొద్దని, భారతీయ సంస్కృతి యొక్క గొప్పతనాన్ని చిన్నారులకు నేర్పించాలని త్రిదండి చినజీయర్ స్వామి తెలిపారు. మోకిలలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో ప్రజ్ఞావేదిక్ తరగతులను ఆయన శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విదేశీ మోజులో మన సంస్కృతిని మరిచిపోవడం జరుగుతున్నదన్నారు. ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో మొట్టమొదటగా ఎవరికి నమస్కారం చేయాలనే విషయాలను పిల్లలకు చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులకు, భూమాతకు ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా నమస్కరించాలని సూచించారు. భగవద్గీతను నేర్చుకోవడం ద్వారా పిల్లలకు చిన్నప్పటి నుంచే మంచి సద్గుణాలను నేర్పవచ్చని తెలిపారు. భగవద్గీతలో ఎన్ని శ్లోకాలు, ఎన్ని అధ్యాయాలు ఉంటాయని ఆయన సభికులకు ప్రశ్నించి.. 700 శ్లోకాలు, 18 అధ్యాయాలు ఉంటాయని వివరించారు. భగవద్గీత భారతీయ సంస్కృతికి కేంద్ర బిందువని, మంచి జ్ఞాపకశక్తిని పెంపొందించుకునే విధంగా పిల్లలు సాధన చేయాలని సూచించారు. ప్రజ్ఞను పెంపొందించుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఎంత ఎదిగినా భారతీయ మూలాలను మరిచిపోరాదని వివరించారు. ప్రజ్ఞా ఫౌండేషన్ నిర్వాహకురాలు రోహిణి, మోకిల సొ సైటీ చైర్మన్ గోపాల్, మాజీ సర్పంచ్ నర్సింహులు, సుమిత్రా మోహన్ రెడ్డి, విశ్రాంత వీఆర్వో నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూమి ఉన్నా.. గూడు కరువాయే!

- 28 ఏళ్ల క్రితం పేదలకు ఇళ్లు కట్టించేందుకు టీడీపీ హయాంలో భూమి కేటాయింపు
- ప్రభుత్వాలు మారినా ఇళ్లు కట్టివ్వని వైనం
- యాచారం మండలం చింతపట్ల గ్రామంలో రెండెకరాల ప్రభుత్వ భూమి



చింతపట్లలో 28 ఏళ్ల క్రితం ఇళ్ల నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమి

యాచారం, మే 31(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చింతపట్లలో నిరుపేదలకు పట్టా సర్టిఫికెట్లు అందించి ఇళ్లు మంజూరు చేసేందుకు టీడీపీ ప్రభుత్వం 28 ఏళ్ల క్రితం పట్టా భూమి కొనుగోలు చేసింది. ఆనాటి హోంమంత్రి దేవేందర్ గౌడ్ ఆదేశంతో చింతపట్లలో సర్వేనెంబర్ 214, 215లలో రెండెకరాల భూమి ప్రభుత్వం కొనుగోలు చేసినా నేటికీ పేదలకు ఇళ్ల స్థలం చూపడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పట్టా సర్టిఫికెట్లు అందడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలో శుక్రవారం గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తి తనకు ఇల్లు మంజూరు చేయడం లేదని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.

యాచారం మండలంలోని చింతపట్లలో 28 ఏళ్ల క్రితం పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని గ్రామస్థులు ఆనాటి హోంశాఖమంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్‌కు అప్పటి జడ్పీటీసీ కె.నారాయణ గౌడ్, లిక్కి నర్సింహారెడ్డిలు వినతిపత్రమందించారు. మీరు భూమి చూపండి తక్షణమే భూమికి మార్కెట్ ధర ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ తరువాత రెండెకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసింది. గ్రామంలో ఇళ్లు లేని పేదలకు పట్టా సర్టిఫికెట్లు అందజేయాలని సీపీఎం నాయకులు ఆందోళనలు కూడా చేపట్టారు. అయితే, ఆ భూమిలో పట్టా సర్టిఫికెట్ కోసం ఇటీవల ఆత్మహత్య చేసుకున్న అశోక్ కూడా దరఖాస్తు చేసుకున్నాడు. తాను నిరుపేదనని.. ప్రభుత్వం రెండెకరాల్లో ఇంటి స్థలం చూపాలని, అద్దె ఇంట్లో ఉంటున్నానని తరచూ అధికారులకు విన్నవించేవాడు.

మరణించాక స్థలం ఇస్తామని హామీ

నివాస స్థలం లేక ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న అశోక్.. తనకు ఇల్లు రాలేదని కలత చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు, మృతుడి బంధువులు చింతపట్ల గ్రామపంచాయతీ ఎదుట ధర్నాకు దిగారు. సీపీఎం, బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. అధికారులు గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబానికి న్యాయం చేసే దాకా ధర్నా విరమించేది లేదని భీష్మించారు. తహసీల్దార్ అయ్యప్ప, ఇన్‌చార్జి ఎంపీడీవో శైలజ, ఎంపీవో శ్రీలత, ఏసీపీ కేపీవీ రాజులు విషయాన్ని ఆర్డీవో అనంతరెడ్డికి వివరించారు. మృతుడి కుటుంబానికి గతంలో ప్రభుత్వం కొనుగోలు భూమి లో 120 గజాల స్థలం ఇస్తామని, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అయితే, గతంలోనే అశోక్‌కు 120 గజాల స్థలం ఇచ్చి ఉంటే నేడు బతికేవాడని గ్రామస్థులు అధికారుల నిర్వాహకంపై మండిపడుతున్నారు. ఇకనైనా ఇళ్లులేని పేదలను గుర్తించి పట్టా సర్టిఫికెట్లు ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు



గ్రామంలోని పేదలకు రెండెకరాల్లో పట్టా సర్టిఫికెట్లు అందించాలని చాలా సార్లు ధర్నాలు కూడా చేశాం. అయితే, అధికారులు కావాలని మాగోడు వినిపించుకోలేదు. ఆనాడు ఇంటి స్థలాలు ఇచ్చి ఉంటే నేడు అశోక్‌కు స్థలం అందేది. ఇల్లు రాదని అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యక్తులు మరణిస్తే కానీ అధికారులు స్పందించరా?

- వి.వెంకటయ్య, సీపీఎం మండల కమిటీ సభ్యుడు

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, మే 31(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన శంషాబాద్ మండలంలో చోటుచేసుకుంది. శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు రాజస్థాన్‌లోని దూల్‌పూర్ జిల్లా అర్జున్‌పురాకు చెందిన హరిఓం నాలుగు నెలల క్రితం బోటిగూడలోని యాదగిరిగౌడ్ పౌల్ట్రీఫామ్‌లో కొత్తగా నిర్మిస్తున్న ఇంటిలో మార్బుల్, టైల్స్ పని కోసం వచ్చాడు. అక్కడే పని చేసుకుంటూ ఉంటున్నాడు. ఈక్రమంలో ఈనెల 29న రాత్రి హరిఓం తోటి కూలీలు గోవింద్, నిషాద్‌తో కలిసి బహిర్భూమికి వెళ్లారు. అక్కడ మొక్కజొన్న పొలం చుట్టూ ఉన్న ఓ తీగ హరిఓంకు తగిలింది. దాంతో అతడు కిందపడిపోయాడు. తోటి కూలీలు లాగేందుకు ప్రయత్నించగా విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. అయితే, పొలం యజమాని పోచయ్య తన పొలం చుట్టూ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా కరెంటు సరఫరా అయ్యేలా ఇనుప తీగ ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా, రైతు హరిఓం మృతికి కారణమయ్యాడని ఉత్తరప్రదేశ్‌కు చెందిన తోటి కూలీ ముకేశ్ శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపారు.



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న నరేందర్‌రెడ్డి, వృద్ధులు

పింఛన్లు స్థానికంగా అందించండి

- ఎంపీడీవోకు కాంసాన్‌పల్లి గ్రామస్థుల విన్నపం

షాద్‌నగర్ రూరల్, మే 31(ఆంధ్రజ్యోతి): వృద్ధాప్య పింఛన్లు తీసుకోవడానికి సుమారు 5 కిలోమీటర్ల దూరం వెళ్లి తీసుకోవాల్సి వస్తుందని, తమకు దూరభారం తగ్గించి స్థానికంగా అందించేందుకు చొరవ తీసుకోవాలని ఫరూఖ్‌నగర్ మండలం కాంసాన్‌పల్లి గ్రామస్థులు శనివారం ఎంపీడీవో బన్సీలాల్‌కు మాజీ వైస్ ఎంపీపీ నరేందర్‌రెడ్డితో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రతీనెల బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామంలో ఉన్న పోస్టాఫీసుకు వెళ్లి పింఛన్లు తీసుకుంటున్నామని వారు తెలిపారు. అధికారులు కూడా ఎప్పుడో ఒకసారి గ్రామానికి వస్తారని, నాలుగు నెలల నుంచి ఉడిత్యాల వెళ్లి పింఛన్లు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వర్షాలు పడితే చాలా ఇబ్బంది అవుతుందని వాపోయారు. దీనికి స్పందించిన ఎంపీడీవో సమస్యకు పరిష్కార మార్గం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విదేశీ విద్యకు ప్రోత్సాహం

- ఉపకార వేతనానికి దరఖాస్తుల ఆహ్వానం
- జిల్లా మైనారిటీ శాఖ అధికారి కె.నవీన్‌కుమార్

రంగారెడ్డి అర్బన్, మే 31(ఆంధ్రజ్యోతి): పేద మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు జిల్లా మైనారిటీశాఖ అధికారి కె.నవీన్‌కుమార్ తెలిపారు. సీఎం విదేశీ విద్య పథకం కింద ఉపకార వేతనాలు పొందటానికి స్ప్రింగ్ సీజన్-2003 అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే విద్యార్థులు ఎంపిక చేయబడిన విదేశాల్లోని యూనివర్సిటీల్లో 2025 జనవరి ఒకటో తేదీ నుంచి జూన్ 30వరకు ప్రవేశం పొంది ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

రేవుగట్టు నిర్మాణానికి రూ.50 వేల ఆర్థికసాయం



పాల్మాకుల గ్రామస్థులకు నగదు అందిస్తున్న శేఖర్‌యాదవ్

శంషాబాద్ రూరల్, మే 31(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పాల్మాకులలో రేవుగట్టు (శ్మశాన వాటిక వద్ద గదులు) నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్ శనివారం రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. కొంత కాలంగా గ్రామానికి చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు శేఖర్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చారు. నగదును గ్రామస్థులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జల్‌పల్లి నరేందర్, మండల ఉపాధ్యక్షుడు కోటేష్‌గౌడ్, బంగారు కుమార్, నాయకులు అశోక్, షక్రు భాయ్, ప్రభాకర్ యాదవ్, ప్రవీణ్, నర్సింహ, శేఖర్ కుమార్, రాకేష్, సంజు, శ్రీనాథ్, వినోద్, మహేందర్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 3 నుంచి 13 వరకు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

రంగారెడ్డి అర్బన్, మే 31(ఆంధ్రజ్యోతి): జూన్ 3నుంచి 13వరకు పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 23 పరీక్ష కేంద్రాల్లో 6893 మంది పరీక్షలు రాయనున్నట్లు, ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, జిల్లా మొత్తం నాలుగు రూట్లుగా విభజించి 13పోలీస్‌స్టేషన్‌లో ప్రశ్నాపత్రాలను భద్రపర్చటం జరిగిందని, పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి అన్నిరకాల చర్యలు తీసుకున్నామని, ఫెయిలైన విద్యార్థులు పరీక్షలు రాసేవిధంగా ప్రధానోపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

నకిలీ విత్తనాల నిరోధానికి చర్యలు

ఆమనగల్లు, మే 31(ఆంధ్రజ్యోతి): నకిలీ విత్తనాలు, ఎరువుల నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని ఆమనగల్లు ఏడీఏ శోభారాణి తెలిపారు. విత్తన, ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని ఆమె సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో శనివారం వ్యవసాయ, పోలీసు, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విత్తనచట్టంపై డివిజన్ స్థాయి డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏడీఏ శోభారాణి అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల మండలాల విత్తనాల, ఎరువుల అధీకృత డీలర్లు హాజరయ్యారు. విత్తన చట్టం గూర్చి ఏవోలు శ్రీనివాస్ గౌడ్, అరుణకుమారి, శ్రీలత, రేణుకచక్రవర్తిలు డీలర్లకు వివరించారు. తహసీల్దార్ లలిత, ఎస్సైలు సీతారామ్‌రెడ్డి, శ్రీకాంత్, నాగరాజు, తదితరులున్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి



కొత్తూర్ : రాంచందర్‌రావును సన్మానిస్తున్న చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్లు, ఉద్యోగులు



షాబాద్ : సూపర్‌వైజర్ రమాదేవిని సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

షాబాద్/కొత్తూర్, మే 31(ఆంధ్రజ్యోతి) : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని ఎంపీడీవో అపర్ణ అన్నారు. శనివారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి పదవీ విరమణ కార్యక్రమం మండల పరిధిలోని సీతారాంపూర్‌లో అంగన్‌వాడీ కార్యాలయంలో నిర్వహించారు. రమాదేవిని అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు సన్మానించారు. సూపర్‌వైజర్లు సృజన, పారిజాత, సునీత, యశశ్విని, అనురాధ, శకుంతల, రేవతి, జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, కార్యదర్శి మల్లేష్, టీచర్లులున్నారు. ప్రభుత్వ ఉద్యోగ విరమణ సర్వసాధారణమని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్ యాదవ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన రాంచందర్‌రావుకు మున్సిపల్ ఉద్యోగులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ ఉద్యోగులు రాంచందర్‌రావును సన్మానించారు. కమిషనర్ బాలాజీ, షాద్‌నగర్ మున్సిపల్ పూర్వపు కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లు మాదారం నర్సింహగౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లానాయక్, నాయకులు జె.సుదర్శన్‌గౌడ్, జనార్దన్‌చారి, టీపీవో వరప్రసాద్, మేనేజర్ జగదీశ్వరచారి, వనజ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు : భీంభరత్



మొయినాబాద్ రూరల్ : కనకమామిడిలో ప్రొసీడింగ్స్ అందజేస్తున్న భీంభరత్

మొయినాబాద్ రూరల్, మే 31(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, పీసీసీ అధికార ప్రతినిధి గౌరీసతీష్‌లు హామీ ఇచ్చారు. శనివారం కనకమామిడి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలతో పాటు ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, సీనియర్ నాయకుడు బాలకృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ రాఘవేందర్‌రెడ్డి తదితరులున్నారు.



ఆమనగల్లు : చంద్రాయన్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

ఆమనగల్లు : అర్హులైన నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని ఆమనగల్లు మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి తెలిపారు. పేదల దశాబ్దాల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో సాకారం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. నాయకులతో కలిసి ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. మాజీ ఎంపీటీసీ కొప్పు జంగయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, నాయకులు మల్ల య్య, నర్సింహ్మ, అంజయ్య, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయన్‌పల్లి తండాలో మంజూరు పత్రాలందజేశారు. లబ్ధిదారులతో కలిసి భూమిపూజ చేశారు. శ్రీనునాయక్, రాగ్యానాయక్, హర్యానాయక్, గోపాల్ నాయక్, మల్లేశ్ నాయక్, రవినాయక్, శంకర్ నాయక్, గోపాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల సాగు ఎంతో మేలు

యాచారం/షాబాద్/చేవెళ్ల, మే 31(ఆంధ్రజ్యోతి): మైక్రో ఇరిగేషన్ డ్రిప్ సాయంతో తక్కువ పరిమాణం కలిగిన పొలంలో తక్కువ నీటితో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించడంపై దృష్టి సారించాలని, కూరగాయల సాగు ఎంతో మేలని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.రామకృష్ణబాబు రైతులకు సూచించారు. శనివారం యాచారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆరుతడి పంటల సాగుపై రైతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. డ్రిప్, స్ప్రింక్లర్లు ఉపయోగిస్తూ మైక్రో ఇరిగేషన్‌తో ఆరుతడి పంటలు పండించాలన్నారు. డాక్టర్ రాజేశ్వర్‌నాయక్, డాక్టర్ శ్రీకృష్ణ, ఏవో రవినాథ్ పాల్గొన్నారు. అలాగే రైతులు ఆధునిక పద్ధతిలో పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని శాస్త్రవేత్త చంద్రకాంత్ తెలిపారు. షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు సుధీర్, దిలీప్, ఏవో వెంకటేశం ఉన్నారు. సాంకేతిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం జిల్లా శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీకృష్ణ, డాక్టర్ ప్రియ అన్నారు. చేవెళ్ల మండలం చన్వల్లి, పామెన గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్‌పై అవగాహన కల్పించారు.

ఇల్లెట్టా కట్టేది?

(ఐదో పేజీ తరువాయి)

పడుతున్నారు. ముఖ్యంగా నాలుగేళ్ల నుంచి ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు డబుల్ అయ్యాయి. దీంతో సామాన్యులు ఇల్లు కట్టుకుందామనే ఆలోచన చేయడం లేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోంది. ఇప్పటికే కొందరు లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంటి నిర్మాణం చేసుకోవాలని సూచించింది. పనులు జరుగుతున్నా కొద్దీ బిల్లులు మంజూరు చేయాలని నిర్ణయించింది. అయితే కొందరు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనా నిర్మాణానికి ముందుకు రావడం లేదు. పెరిగిన ధరలతో ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షలు ఏ మూలకు సరిపోవని వాపోతున్నారు. కాస్త డబ్బులున్నవారు మాత్రమే ఇళ్ల నిర్మాణాలు చేపడతున్నారు. పేదలకు సొంతింటి కల కలగానే మిగిలిపోతోంది.

స్టీల్ ధరలు టన్నుకు వేలలో (ఇనుము)

2022	2023	2024	2025
రూ. 48000	52000	55000	59000
సిమెంట్ బస్తా			
రూ.230-250	250-270	270-300	300-380
గ్రానైట్ (గనెట్) ధర ట్రాక్టర్ లోడ్			
రూ. 6600	7500	8100	8700
ఇటుక ట్రాక్టర్ లోడ్			
రూ. 2500	27500	28000	28500
ఇసుక టన్ను			
రూ. 1100	1350	1500	2000

వీటి ధరలు డబుల్..

సిమెంట్, ఐరన్, గ్రానైట్ ధరలు గత నాలుగేళ్లలో విపరీతంగా పెరిగాయి. 2022లో సిమెంట్ బస్తా రూ.250 ఉండగా.. ప్రస్తుతం రూ.380 వరకు ఉంది. అలాగే స్టీల్(ఐరన్) టన్ను ధర నాలుగేళ్ల క్రితం రూ.48000 ఉండగా, ఇప్పుడు 59000గా ఉంది. గ్రానైట్ ట్రాక్టర్ లోడ్ 2022లో రూ.6000 ఉండగా, ప్రస్తుతం 8700 అయ్యింది. స్థానికులు గ్రానైట్‌లు కొట్టకపోవడంతో ఇతర రాష్ట్రాల కార్మికుల తీసుకురావాల్సి వస్తుంది. వారి కూలి రేట్లు, డీజిల్ ధరలు ఎక్కువతుండటంతో గ్రానైట్ రేటు పెంచారు. ఇసుక టన్ను ధర నాలుగేళ్ల క్రితం రూ.1100 ఉండగా, ఇప్పుడు రెండు వేల రూపాయలుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, అమరావతి తదితర ప్రాంతాల నుంచి ఇసుక రవాణా చేసుకుంటున్నారు. ఏపీలో భారీ వర్షాలు, వరదలు వచ్చిన సమయంలో తెలంగాణ ప్రాంతంలో ఇసుక ధరలు పెంచి వ్యాపారులు సొమ్ము చేసుకున్నారు. ఇకపోతే ఇటుక ట్రాక్టర్ లోడ్ నాలుగేళ్ల క్రితం రూ.2500లుగా ఉండేది. కాగా, ప్రస్తుతం రూ.28,500 అయ్యింది. ఇటుక తయారీకి అవసరమైన మట్టిని చెరువులు, కుంటల నుంచి తీసుకునేందుకు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, ఇరిగేషన్ శాఖల అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో దూరప్రాంతాల నుంచి మట్టి తెచ్చుకోవాల్సి వస్తుంది. ఇక రవాణా, కూలీలరేట్లు పెరగడంతో ఇటుక ధర పెంచక తప్పడంలేదని ఇటుక తయారీ దారులు చెబుతున్నారు. కాగా, 2022లో ఒక్క లైట్ వెయిట్ ఇటుక రూ.9 ఉండేది. అయితే, ప్రస్తుతం దాని ధర నేడు రూ.10.50లకు చేరింది.

సెంట్రింగ్ ధరలు..

ఇంటి నిర్మాణం కోసం ఉపయోగించే సెంట్రింగ్ డబ్బా ధరలు కూడా పెంచేశారు. డబ్బా 2022లో ఫీట్‌కు రూ.70, 2023లో ఫీట్‌కు రూ.125, 2024లో ఫీట్‌కు రూ.140 వసూలు చేశారు. ఈమేరకు 2025లో ఫీట్‌కు రూ.165 వసూలు చేస్తున్నారు. సెంట్రింగ్ డబ్బా రవాణా చేయడం.. కూలీల చేత ఫిట్టింగ్ చేయించడం వంటి తదితర పనులకు రేట్లు పెంచడంతో సెంట్రింగ్ ధరలు కూడా పెంచామని మేస్త్రీలు చెబుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రభావం

సామగ్రి ధరలు పెరగడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షలు అందిస్తుంది. ఈ డబ్బుతో ఇంటి నిర్మాణం పూర్తి చేయలేమని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. ముందుగా లబ్ధిదారులు సొంత ఖర్చు చేసి పునాది, పిల్లర్ల నిర్మాణం చేపడితే ఆ తర్వాత ప్రభుత్వం నుంచి సాయమందుతుందా లేదా అని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షలకు తోడు మరో ఐదు లక్షల రూపాయలు ఉంటేనే ఇల్లు పూర్తవుతుందని చెబుతున్నారు. ఇసుక తమకు ఉచితంగా అందిస్తారా లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఇంటి నిర్మాణ వ్యయం పెరిగింది



ఇంటి నిర్మాణం ఖర్చులకు ముందు వేసుకున్న ప్లాన్‌కు రెండింతల వ్యయమవుతుంది. రెండతస్థుల నిర్మాణం పూర్తయ్యేసరికి రూ.80లక్షల వ్యయం కావచ్చని అంచనాతో ఇంటి నిర్మాణం చేపట్టిన. ఇల్లు పూర్తయినా మార్బుల్ బండలు, విద్యుత్ ఫిట్టింగ్ డబ్బులు లేవు. పైసలు ఎక్కడి నుంచి తేవాలో తోచడం లేదు. పేదలకు ఇసుక ఉచితంగా అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- చిత్తారి, గృహనిర్మాణ దారుడు నక్కర్తెసింగారం

గిరాకీ తగ్గింది



ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో సిమెంట్, ఇనుము, స్టీల్ గిరాకీ తగ్గింది. దుకాణ కిరాయి కూడా అప్పు తెచ్చి కడుతున్న. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా తగ్గడంతో మాకు గిరాకీ లేదు. ఏం చేయాలో తోచడం లేదు. ధరలు పెరిగినా రియల్ రంగం పుంజుకుంటే వ్యాపారం జోరుగా సాగుతుంది.

- సాయి ప్రకాష్, లక్ష్మీప్రియా ట్రేడర్స్ యజమాని, యాచారం

అహల్యబాయిని ఆదర్శంగా తీసుకోవాలి



శంకర్‌పల్లి : బహుమతులు అందిస్తున్న అధ్యాపకుడు నరేందర్

శంకర్‌పల్లి, మే31 (ఆంధ్రజ్యోతి): లోకమాత అహల్యాబాయి హోల్కర్‌ను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని అధ్యాపకుడు నరేందర్ తెలిపారు. శంకర్‌పల్లిలోని శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శనివారం సామాజిక సమరసత ఆధ్వర్యంలో అహల్యాబాయి జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు చేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. సంగారెడ్డి జిల్లా సామాజిక సమరసత సంయోజక్ చంద్రమౌళి, సామాజిక సమరసత సహవిభాగ కన్వీనర్ దామోదర్‌రెడ్డి, నాయకులు కాశీనాథ్, దయాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, రవీందర్, గాయత్రి, నితిన్, వంశీ, శివప్రకాష్, ఉపాధ్యాయులు మల్లేషం, వెంకటేశ్వర్‌రావు, జంగయ్య, శ్రీను, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట : హిందూ ధర్మ పరిరక్షణకు అహల్యాబాయి చేసిన కృషి అమోఘమని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముల్తాంకర్ శివాజీ అన్నారు. మండల కేంద్రంలో అహల్యాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తట్టేపల్లి నర్సింహ, బ్రహ్మాచారి, రాజు, సందీప్, రాములు, శివ, శ్రీకాంత్, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట : నివాళులర్పిస్తున్న నాయకులు

గిరిజన సంక్షేమ మినీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రంగారెడ్డి అర్బన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : 2025-26 విద్యా సంవత్సరం తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం కోసం ఒకటో తరగతి, బ్యాక్‌లాగ్ ఖాళీలు-రెండో తరగతి నుంచి 5వ తరగతిలో ఇంగ్లీష్ మీడియం(సీబీఎస్‌ఈ) సిలబస్‌లో ప్రవేశం కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి కె.నారార్జునరావు ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి, హైదరాబాద్ రీజియన్ పరిధిలోని రంగాపూర్ మినీ గురుకులంలో మొత్తం 37 ఖాళీలు, కల్వేర్ మినీ గురుకులంలో 46 ఖాళీలున్నట్లు చెప్పారు. దరఖాస్తులు నేరుగా ఏ మండలం వారు ఆ మండలంలోని పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు జూన్ 6వరకు పంపాలని.. అదేరోజు లాటరీ తీస్తారని, 9న కౌన్సిలింగ్ ఉంటుందని, మిగతా వివరాలకు 12వ తేదీ పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని తెలిపారు. రంగాపూర్‌లోని మినీ గురుకుల ఫోన్‌నెంబర్-9177246509, కల్వేర్ మినీ గురుకులం ఫోన్ నెంబర్-7981090652లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన మహిళ

ఆదిబట్ల, మే 31(ఆంధ్రజ్యోతి): భూవివాదంలో న్యాయం చేయాలని పద్మజ అనే మహిళ శనివారం ఆదిబట్ల పోలీసులను ఆశ్రయించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నాదర్‌గుల్‌కు చెందిన సుశీలమ్మ తన వద్ద 2003లో రూ.10 లక్షలు అప్పు తీసుకుందని, ఏడాది తర్వాత అడిగితే డబ్బులకు బదులు సుశీలమ్మ తనకున్న 2 ఎకరాల భూమిని సేల్ అఫ్ అగ్రిమెంట్ విత్ పొజిషన్ కింద 2004లో రిజిస్ట్రేషన్ చేసిందన్నారు. పొజిషన్‌లో ఉన్న తనను సుశీలమ్మ ఇబ్బంది పెడుతోందని, పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదన్నారు.